# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

గురువారం 5 సెప్టెంబర్ 2024 పేజీలు 8




బహుదూర్‌పల్లి శ్రీరామ అయోధ్య విల్లాలు జలమయం..

# ప్రైమార్క్ నాలా కబ్జాతో..!

# నీట మునిగిన విల్లాలు

## కబ్జా సత్యం.. చర్యలు శూన్యం..



ఒక విల్లాలో ఈ పరిస్థితి..

- బహుదూర్‌పల్లి చెరువు నాలా కబ్జాలో ప్రైమార్క్.. "హైడ్రా"ను ఆశ్రయిస్తాని బాధితుల వెల్లడి..
- ఆరంభంలో రెవెన్యూ సర్వేయర్ తప్పుడు స్కెచ్‌మ్యాప్‌తో.. హెచ్‌ఎండిఏ అనుమతులు..
- ఆతర్వాత కబ్జాచేశారని గుర్తించిన అధికారులు.. చర్యలు మాత్రం శూన్యం..
- హైరైజ్ టవర్‌లను కాపాడేందుకు నాలాను డైవర్షన్ చేసే దిశగా అధికారుల యత్నం..
- మంగళవారం అర్ధరాత్రి శ్రీరామ అయోధ్య విల్లాల్లోకి వరదనీరు..
- 2023 సెప్టెంబర్ 5న ఇదే తరహాలో వరదనీటి ప్రవాహం..
- స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసి విసిగిపోయిన బాధితులు.. "హైడ్రా"ను ఆశ్రయిస్తామని వెల్లడి..



వరదలో మునిగిపోయిన కాలనీ..

ఒక తప్పు మరో నాలుగు తప్పులను చేయిస్తుందంటే ఇదేనేమో..!ఆ నాలుగు తప్పుల్లోనూ నాలుగు ప్రభుత్వ శాఖల ప్రమేయం ఉండటం మరీ దౌర్భాగ్యం.. ప్రైమార్క్ నిర్మాణ సంస్థ అనుమతులు పొందడానికి, రెవెన్యూ స్కెచ్‌మ్యాప్ జారీచేసే ప్రక్రియలో భాగంగా..! 2019 డిసెంబర్‌లో ఓ సర్వేయర్ చేసిన పొరపాటు, 93 విల్లా వాసులను ఇప్పుడు వరద ప్రవాహంలో నిలబెట్టింది.. సర్వేయర్ తప్పుడు స్కెచ్‌మ్యాప్ జారీ చేశారని, 2023లో మరోసారి చేపట్టిన సర్వేలో బట్టబయలు అయింది.. ఇది తెలిసే లోపే అక్రమార్కులు చెరువు నాలాను భూ స్థాపితం చేశారు..ఈ విషయాన్ని బాధితులకు సహచట్టం కింద సంబంధిత అధికారులు జారీచేసిన రుజువులు ఉన్నాయి.. రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్‌ఎండిఏ, నీటిపారుదల అధికారులు ఉమ్మడి చర్యలు పక్కనపెట్టి..! అక్రమార్కులకు సంయుక్తంగా సహకరించడానికే యత్నిస్తున్నారు.. దానికి నిదర్శనమే వరద నీటిలో 93 విల్లాల వాసులు నిరీక్షణ..

**మాధవ్ పత్తి..మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**

-2లో

---

# నిధులు కేటాయించినా..! పనులు సున్నా..!



### కాలనీ వాసులతో బీజేపీ నేతల నిరసన..

- నిజాంపేట్ కార్పోరేషన్ పరిధి శ్రీనివాస్ నగర్ కాలనీలో వరదనీటి ప్రవాహం..చ
- వర్షాలు పడిన ప్రతీసారి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు..చ
- ఎస్‌ఎన్‌డిపి కింద రూ.2.20 కోట్లు కేటాయించినా పనులు జరగటం లేదని స్థానికులు ఆగ్రహం..

-3లో

# మీడియా సమర్థవంతంగా పనిచేయాలి:ఈటల..

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు మీడియా ముఖ్య పాత్ర



-4 లో

# ప్రైమార్క్ నాలా కబ్జాతో..! నీట మునిగిన విల్లాలు..




నర్సింగ్..బహుదూర్‌పల్లి శ్రీరామ అయోధ్య విల్లా వాసి..




అశోక్ రాజు.. బహుదూర్‌పల్లి వాసులు..




ప్రైమార్క్ ముందు బాధితుల నిరసన..




2019లో తప్పుడు సర్వే స్కెచ్‌మ్యాప్..





2023లో నాలా ఉన్నట్టు సర్వే స్కెచ్‌మ్యాప్..

**బహదూర్‌పల్లి ప్రైమార్క్ హైరైజ్ నిర్మాణ దారులకు, అధికారులు బరితెగించి సహకరిస్తున్నారని స్పష్టమవుతుంది.. మరోవైపు అధికారులు చెరువు నాలా స్థలం 00-17 గుంటలు కట్టబెట్టేందుకే విశ్వప్రయత్నం చేస్తున్నారు.. వ్యవసాయ భూములు లేకపోతే, సంబంధిత నాలా స్థలాలు అవసరం లేదన్నట్టుగా, అధికారులే అవగాహనా రాహిత్యంతో వ్యవహరిస్తున్నారు.. ప్రైమర్క్ నిర్మాణదారుడు పంటపొలాలకు పారే కట్టు కాలువను ధ్వంసం చేసి దర్జాగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతుంటే..! చర్యలు చేపట్టాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్య వైఖరితో విధులు నిర్వర్తిస్తున్నారు.. అప్పట్లో ఇరిగేషన్ అధికారులకు రైతులు ఫిర్యాదు చేసినా.. పట్టించుకోకుండా ప్రైమార్క్‌కి అమ్ముడు పోయారని బాధితులు ఆరోపించారు..కట్టు కాలువ కబ్జాతో లోతట్టు ప్రాంతాలు నీట మునుగుతున్నాయని, కబ్జాకు గురైన కట్టు కాలువపై హైడ్రా అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలంటూ విల్లాల వాసులు. కోరుతున్నారు.**

మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లిలోని "శ్రీరామ అయోధ్య" విల్లాలు నీట మునిగాయి.. రెవెన్యూ, హెచ్ఎండిఏ, మున్సిపల్, నీటిపారుదల శాఖ సహకారానికి ఇదో నిదర్శనం.. దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి గ్రామంలోని ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల కింద.. బొబ్బాఖాన్ లేక్ఐడి 2859 చెరువు నాల ఆక్రమణకు గురైందని.. ఏడాది క్రితమే ఉమ్మడి సర్వేలో గుర్తించిన అధికారులు.. నేటికీ చర్యలు తీసుకోకపోవడం శోచనీయం.. "పెన్ పవర్" దినపత్రిక వార్తా కథనాలతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం..! జిల్లా కలెక్టర్ కూడా స్పందించడం లేరని భావించిన బాధితులు హైకోర్టును కూడా ఆశ్రయించారు..

అక్రమార్కులకు అధికారులు ఏమేరకు సహకరిస్తున్నారో చూడవచ్చు.. కోర్టును కూడా తప్పుదోవ పట్టించే విధంగా నివేదికలు సిద్ధం చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.. తమగోడును "హైడ్రా" కమిషనర్‌కి విన్నవించుకునేందుకు బాధితులు సద్దమవుతున్నారు.. కనీసం హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించాలని బాధితులు వేడుకుంటున్నారు..



బహుదూర్‌పల్లి విలేజ్ మ్యాప్..

## చెరువు నాలా 17 గుంటలు.. ప్రైమార్క్ కబ్జా..

బహుదూర్‌పల్లి గ్రామ పరిధిలోని బొబ్బాఖాన్ చెరువు లేక్ఐడి నెం:2859, సుమారు 39 ఎకరాలు విస్తరించి ఉంది.. నాలా ఉన్నట్టు విలేజ్ మ్యాప్‌లోనూ స్పష్టంగా కనిపిస్తుంది.. 2023లో సర్వేలోనూ తేల్చారు.. నాలా స్థలం సర్వే నెంబర్ 188, 189, 191, 210 మీదుగా ప్రవహించే నాలను 00-10 గుంటలు, బఫర్ జోన్ 00-07 గుంటలు మొత్తం 17 గుంటల నాలా స్థలం కబ్జాచేసి ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల నిర్మాణాలు నిర్మించారని సర్వే నివేదిక ఉంది.. 2001 నుండి వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ పత్రాలలోనూ నాలాను సూచించారు.. ఇన్ని ఆధారాలు ఉన్నప్పటికీ ఏదో ఒకరకంగా అక్రమార్కులకు సహకరించే ధోరణితోనే అధికారులు వ్యవహరించడం బాధాకరం..

## వరదలో 93 విల్లాలు.. ప్రైమార్క్ పుణ్యమే..!

మంగళవారం రాత్రి కాసేపు కురిసిన వర్షానికే బహుదూర్‌పల్లి శ్రీరామ అయోధ్య విల్లా వాసులు కంటిమీద కునుకు లేకుండా గడిపామని ఆవేదన చెందుతున్నారు.. తప్పు జరిగినట్లు సర్వేలో తేల్చిన అధికారులు.. ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. బీఆర్ఎస్ నాయకుని లబ్దికోసం, ప్రైమార్క్ కబ్జాదారులకు సహకరిస్తూ, తమను వరదలో నిలబెట్టారని విల్లా వాసులు ఆవేదన చెందుతున్నారు.. గత సంవత్సరం ఇదే సెప్టెంబర్ నెల 5వ తేదీ భారీ వర్షానికి తాము చాలా నష్టపోయామని అన్నారు.. కొద్దివర్షానికే ఏరులై పారుతున్న వరదనీరు ప్రవాహాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా.. స్పందించడం లేదని అన్నారు.. ప్రైమార్క్ నిర్వహకుల వద్ద తీసుకున్న ముడుపులకు, న్యాయం చేసే విధంగా రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపించారు..

## హెచ్ఎండిఏ అనుమతులకు.. సర్వేయర్ స్కెచ్‌మ్యాప్ కీలకం..

ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల నిర్మాణ అనుమతులకు దుండిగల్ మండల సర్వేయర్ ఇచ్చిన స్కెచ్‌మ్యాప్ కీలకంగా మారింది.. అదేంటో చూద్దాం.. 2019లో బహుదూర్‌పల్లిలో రైతులకు చెందిన పలు సర్వే నెంబర్‌లు 182,183,184, 186, 188, 189,191,192, 193, 208, 210 భూముల్లో సుమారు 5 ఎకరాల్లో ప్రైమర్క్ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ ప్రారంభించింది.. 2019 లో ప్రాథమికంగా స్కెచ్‌మ్యాప్‌కి మండలంలో దరఖాస్తు చేసుకున్నారు.. 2019 డిసెంబర్ నెలలో నాలాను చూపించకుండా సర్వేయర్ స్కెచ్‌మ్యాప్ జారీచేశారు.. నాలా ప్రస్తావన లేకపోవడంతో హెచ్ఎండీఏ అధికారుల నుండి, ప్రైమార్క్ నిర్వాహకులు అనుమతి పొందారు.. నిజానికి ఇక్కడే స్థానిక రెవెన్యూ సర్వేయర్ అక్రమార్కులతో కుమ్మక్కయ్యారని స్పష్టమవుతుంది.. ఉన్న నాలాను చూపించినట్లు అయితే.. హెచ్ఎండిఏ అభ్యంతరంతో ఇరిగేషన్ నుండి "ఎన్ఓసి" తెచ్చుకోమని చెప్పేది.. కానీ అన్నింటికి చెక్ పెట్టే విధంగా "దుండిగల్ సర్వేయర్ స్కెచ్‌మ్యాప్" కీలకంగా మారింది..

# నిధులు కేటాయించినా..! పనులు సున్నా..!

## కాలనీ వాసులతో బీజేపీ నేతల నిరసన..





- నిజాంపేట్ కార్పోరేషన్ పరిధి శ్రీనివాస్ నగర్ కాలనీలో వరదనీటి ప్రవాహం..
- వర్షాలు పడిన ప్రతీసారి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు..
- ఎస్ఎన్‌డిపి కింద రూ.2.20 కోట్లు కేటాయించినా పనులు జరగటం లేదని స్థానికులు ఆగ్రహం..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**నిజాంపేట్ కార్పోరేషన్ పరిధిలోని పాపాయి కుంట నుండి సిరి బాలాజీ వరకు, వర్షపు నీటి సమస్యను పరిష్కరించాలని బీజేపీ నేత ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా మారిందని, దీనికి తోడు అధికారుల నిర్లక్ష్యం కూడా ఉందని ఆయన ఆరోపించారు.. బుధవారం లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో.. కాలనీల రోడ్లపై ప్రవహిస్తున్న వరదనీటితో ప్రజలు సతమతం అవుతున్నారని కాలనీ వాసులతో కలిసి బీజేపీ నేతలు రోడ్లపై నిరసన తెలిపారు.. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో శ్రీనివాస్ నగర్ కాలనీలో పాపయ్య కుంట నుంచి సిరి బాలాజీ వరకు,వర్షం పడిన ప్రతీసారీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. భారీ వరద వల్ల పాపయ్య కుంట నుండి సిరి బాలాజీ, అంబీర్ చెరువుకు వెళ్లడానికి సరైన బాక్స్ కాలం నాలా లేకపోవడం వల్ల రోడ్డుపైనే 435 మీటర్లు వెళ్లడం వల్ల ప్రజలు గత మూడు సంవత్సరాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని బీజేపీ నేత ఆకుల సతీష్ ఆరోపించారు.. గతంలో ఎస్ఎన్‌డిపి కింద రూ. 2. 20 కోట్లు కేటాయించి నప్పటికీ పనులు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.. ప్రతి వర్షాకాలంలో రోడ్డుపైకి నీళ్లు వస్తున్నాయని దీని అంతటికీ, తురకచెరువు డ్రైనేజ్ బండారు లేఔట్‌కి కల్పకుండా పాపయ్య కుంటలో కలపడమేనని, ఇప్పటికైనా శ్రీనివాస్ నగర్ కాలనీలో పాపాయికుంట వరద నీటి సమస్యను తక్షణమే



పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. మేయర్ డిప్యూటీ మేయర్ ఎమ్మెల్యే ప్రతిసారి మాడల్ కార్పొరేషన్ అని మాటల్లోనే కానీ, చేతుల్లో లేదని ఎద్దేవా చేశారు.. తక్షణమే తుర్కచెరువు నుంచి బండారు లేఔట్ ఎస్ఎన్‌డిపికి వర్షపు నీటి నాలను మార్చాలని, పాపయ్య కుంట నుండి సిరి బాలాజీ బాక్స్ కాలం నాలా ఏర్పాటు చేయాలని ఆకుల సతీష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు మహేష్ కుమార్, ఆంజనేయులు, మాధవరావు, అరుణ్ కుమార్, ఎల్ల స్వామి, సుబ్బు, ఆనంద్, మధు, రాజు పాల్గొన్నారు..

# బాలాజీనగర్ ఇంద్రమ్మ చెరువును సందర్శించిన.. హైడ్రా కమిషనర్ రంగనాథ్..





**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్, సెప్టెంబర్ 4:** హైడ్రా కమీషనర్ రంగనాథ్ బుధవారం మధ్యాహ్నం ఇంద్రమ్మ చెరువును జవహర్ నగర్ బాలాజీ నగర్ చెరువును తనిఖీ చేసారు. అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల నుంచి మూడు వైపులా చెరువును ఆక్రమించుకుని అక్రమంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. చెరువులో ఇళ్ల నిర్మాణం అక్రమంగా జరిగినట్లు నిర్ధారించి ఇళ్ల యజమానులకు నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. చెరువులో ప్లాట్లు చేసి అమ్మకాలు జరిపారని కమిషనర్ దృష్టికి రావటంతో ప్లాట్లు చేసి అమ్మకాలు జరిపిన వ్యక్తులపైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. అనంతరం చెరువు పక్కన కార్మిక నగర్ వద్ద చెరువులో కొంతభాగాన్ని ఆక్రమించి మట్టితో నింపి చదును చేసిన స్థలాన్ని కూడా హైడ్రా కమీషనర్ పరిశీలించారు. ఆక్రమణదారుల పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువులో అక్రమణలతో కొద్దిపాటి వర్షాలకు చెరువు నిండి ఓవర్ ఫ్లోతో పలు కాలనీలు జలమయం అవుతున్నాయని స్థానికులు హైడ్రా కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. హైడ్రా కమీషనర్ పర్యటనలో హైడ్రా అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మీడియా సమర్థవంతంగా పనిచేయాలి:ఈటల..

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు మీడియా ముఖ్య పాత్ర..






### జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ.. వార్తా సేకరణ ఉండాలి..

జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ, కచ్చితమైన వార్తలను సేకరించి ప్రజలకు మరిన్ని మంచి వార్తలు అందేలా చూడాలని వార్తలు రాసే ముందు నిర్ధారించుకోవడం చాలా ముఖ్యమని రచన జర్నలిజం కాలేజీ ప్రిన్సిపల్ ఉమా మహేశ్వర రావు అన్నారు. ఈ డిజిటల్ యుగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకుంటూ వార్తలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. మీడియాలో విలువలు, అభివృద్ధి జర్నలిజం, అంశాలపై ఆయన మాట్లాడారు.

కృత్రిమ మేధ(ఏఐ) రోజురోజుకు అభివృద్ధి చెందుతోంది.. ఇది మంచి పరిణామమే కావొచ్చు. అయితే ఈ సాంకేతికతను కొందరు వేరే వాటికి ఉపయోగిస్తుండడం కలవర పెడుతోంది.కేవలం ఫొటోలు, వీడియోలే కాదు వాయిస్‌ను కూడా ఫేక్ చేయవచ్చు. సాంకేతికతను సరైన విధంగా వాడుకోవాల్సిన సామాజిక బాధ్యత పౌరులుగా మనందరిపై ఉందని సతేంద్ర గుప్తా అన్నారు.

ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పత్రికా సమాచార కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ డా. మానస్ కృష్ణ కాంత్ పిఐబి అధికారులు గాయత్రి, శివ చరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు.. ప్రజల్లోకి వెళ్లేలా మీడియా సమర్థవంతంగా పని చేయాలని మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు..బుధవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో పత్రికా సమాచార కార్యాలయం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన వార్తలాప్ - వర్క్ షాప్‌లో ముఖ్య అతిథిగా ఈటెల రాజేందర్ పాల్గొన్నారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న ప్రజా సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి కూడా చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని.. ఆ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు చేరాయా లేదా అని నిర్ధారించుకొని వార్తలు రాయాల్సిన బాధ్యత మాత్రం పాత్రికేయులదేనని మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు.. ప్రభుత్వ




సంక్షేమ పథకాలకు సంబంధించిన సమగ్ర సమాచారం మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి) ప్రముఖ పాత్ర పోషిస్తోందని ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఐబి లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం నేడు మన మధ్యకు వచ్చి జిల్లా స్థాయిలో వర్క్ షాప్‌లను నిర్వహిస్తోందని ఇందుకు పిఐబి బృందాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు.. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయో దానికి సంబంధించిన ఫీడ్‌బాక్ అందించాల్సిన బాధ్యత పాత్రికేయులదేనని కలెక్టర్ అన్నారు..కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధీనంలోని పత్రికా సమాచార కార్యాలయం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తోందని, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు, మీడియా కు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం ముఖ్య పాత్ర పోషిస్తోందని తెలంగాణ రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ తన స్వాగతోపన్యాసంలో పేర్కొన్నారు..






# గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో .. మట్టి గణపతుల వితరణ..

## ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యుజే (143) అధ్యక్షుడు సుధీర్ మంకాల..







**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ (టి యు డబ్ల్యు జె హెచ్ 143) అధ్యక్షుడు సుధీర్ మంకాల పేర్కొన్నారు. శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సూరారం కాలనీ మార్కెట్ రోడ్డు లోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి ప్రాంగణంలో ఉచిత మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమానికి సుధీర్ మంకాల ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు మట్టి విగ్రహాలను అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ మంకాల మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతగా భావించాలని అన్నారు.. ఇప్పటికే చెరువులు కాలుష్యంతో మురికి కూపంగా తయారవుతున్నాయని అన్నారు.. వీటికి తోడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర కెమికల్స్‌తో చేసిన గణపతులు పూజించి చెరువులో నిమజ్జనం చేయడం వలన చెరువులు మరింత కలుషితమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.. శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం చేస్తున్న కార్యక్రమాలు దృష్టిలో పెట్టుకుని భక్తులకు మట్టి గణపతులను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మట్టి గణపతి పూజించి పర్యావరణం కాపాడాలని ఉద్దేశంతో మట్టి గణపతులను అందరికీ ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. తమకు సహాయ సహకారాలు అందించిన సుధీర్ మంకాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, సంఘ సభ్యులు ఆలయ ప్రధాన పూజారి చక్రధారి శ్రీరామ శర్మ, సింహాచలం శ్రీధరాచార్యులు, హరి రాఘవేంద్ర, టెమ్జు అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, ప్రెస్ క్లబ్ సభ్యులు మాధవరెడ్డి, భాస్కర్ రెడ్డి తో పాటు శ్రీ విజయ దుర్గ దేవాలయం కమిటీ చైర్మన్ వెంకట స్వామి, ప్రధాన సభ్యులు యాదగిరి, శ్రీనివాస్, సత్యనారాయణ, దొరబాబు తదితరులు పాల్గొన్నారు





# పారిశుధ్య కార్మికులందరూ సేఫ్టీ కిట్లను ధరించాలి

## చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ సెప్టెంబర్ 4** పారిశుధ్య కార్మికులందరూ ఆరోగ్య రక్షణ కోసం సేఫ్టీ కిట్లను తప్పనిసరిగా ధరించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం నాగారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా నిత్యం విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులకు మెరుగైన ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని కార్మికులకు ఎలక్ట్రిషన్లకు, వాటర్ మ్యాన్ లకు రైన్ కోట్ లు, హ్యాండ్ గ్లోవ్స్, రేడియం జాకెట్లు అందిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాల నేపథ్యంల్ సేఫ్టీ కిట్లను ధరించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్మికులు మరింత బాధ్యతగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి రాజేంద్ర కుమార్, కౌన్సిలర్లు పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# కార్గో కారులో రూ.85లక్షల గంజాయి.. తరలిస్తున్న నలుగురు అరెస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ సిటీ, రంగారెడ్డి జిల్లాల్లో భారీగా గంజాయి అక్రమ రవాణా జరుగుతోంది. ఇతర రాష్ట్రాలనుంచి హైదరాబాద్ నగరానికి వివిధ మార్గాల్లో అక్రమం గా గంజాయి తరలించి విక్రయిస్తున్నారు నిందితులు.. ఇటీవల కాలంలో గంజాయి పట్టుబడిన రోజంటూ లేదు.. హైదరాబాద్ సిటీ, రంగారెడ్డి జిల్లాలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి పట్టుబడుతోంది.తాజాగా కుత్బుల్లాపూర్ లో అక్రమంగా గంజాయి తరలిస్తున్న కార్గో వాహనాన్ని పట్టుకున్నారు.

శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్డుపై కార్గో(బొలెరె) వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 243 కేజీల గంజాయిని బాలా నగర్ ఎస్ వోటీ పోలీసులు పట్టుకున్నారు. దీని విలువ 85 లక్షలుంటుందని పోలీసులు అంచనా వేశారు. ఒడిషా నుంచి మహారాష్ట్రకు తెలంగాణ మీదుగా తరలిస్తున్నారు.అక్రమంగా గంజాయి తరలిస్తున్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. గంజాయితోపాటు , 7 మొబైల్ ఫోన్లు, బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి చెప్పారు.

# శ్రీరాంసాగర్ కు భారీ వరద.. 41గేట్ల ఎత్తివేత..



**హైదరాబాద్ పెన్ పవర్:**గత కొద్దిరోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా జనజీవనం స్తంభించింది. ఈ క్రమంలో రాష్ట్రంలోని జలాశయాలకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. శ్రీరాంసాగర్ కు వరద ఉధృతి కొనసాగుతున్న క్రమంలో 41గేట్లను ఎత్తారు అధికారులు. ప్రస్తుతం ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 3 లక్షల 5 వేల 692క్యూసెక్కులుగా ఉండగా.. ఔట్ ఫ్లో 3 లక్షల 27 వేల 762 క్యూసెక్కులుగా ఉన్నట్లు తెలిపారు అధికారులు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091,అడుగులు 80.5టిఎంసీలు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 1089.50అడుగులు 75.018టీఎంసీలుగా ఉన్నట్లు తెలిపారు అధికారులు. మరోవైపు ఎల్లంపల్లి ప్రాజెక్టుకు కూడా వరద కొనసాగుతున్న క్రమంలో 32గేట్లను ఎత్తారు అధికారులు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 20.175 కాగా.. ప్రస్తుత నీటిమట్టం 13.9579 టిఎంసిలుగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఇన్ ఫ్లో 4లక్షల 42వేల 628 క్యూసెక్కులుగా ఉండగా.. ఔట్ ఫ్లో 4లక్షల 67వేల 434 క్యూసెక్కులుగా ఉన్నట్లు తెలుస్తోంది.

# ట్వీట్లు తప్ప... వానలొచ్చినా..వరదలొచ్చినా కేటీఆర్‌కు పట్టదు





**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో వానలు వచ్చినా..వరదలు వచ్చినా కేటీఆర్ కు పట్టదన్నారు కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. కేటీఆర్ ట్వీట్లు చేసుడు తప్ప ఏమీ చేతాకాదన్నారు. ఎక్స్ లో మెసేజ్ లు పెట్టి నవ్వుల పాలు అవుతున్నారని ధ్వజమెత్తారు చామల. ఉత్తర ప్రదేశ్ బుల్డోజర్ పాలన మీద సుప్రీం కోర్ట్ తీర్పు ఇస్తే.. తెలంగాణ హైడ్రాపై కోర్టు తీర్పు ఇచ్చినట్లు కేటీఆర్ వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. హైడ్రాపై ప్రజలను తికమక పెట్టడానికి కేటీఆర్ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాను బుల్డోజర్ తో పోల్చి ప్రజలను తికమక పెట్టొద్దని సూచించారు.

ఎంత ఒత్తిడి వచ్చినా రేవంత్ రెడ్డి హైడ్రాను ముందుకెళ్తారని చెప్పారు ఎంపీ చామల. హైదరాబాద్ లో లేక్స్ ను కాపాడుతామని రేవంత్ రెడ్డి మేనిఫెస్టో లో పెట్టారని తెలిపారు. తమకు ప్రజా పాలన అందించాలన్న పట్టుదల ఉందన్నారు చామల. బీఆర్ఎస్ లో రెండు గ్రూప్ లు ఉన్నాయని.. ఖమ్మంలో రెండు బీఆర్ఎస్ గ్రూప్ లు కొట్టుకుంటే, కాంగ్రెస్ కార్యకర్తల మీద కేసు పెట్టారని చెప్పారు చామల. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తు కింద వెంటనే తెలంగాణకు ప్యాకేజి విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఎంపీ చామల. ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా తెలంగాణలో పర్యటించి జరిగిన నష్టాన్ని తెలుసుకోవాలన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రజలను కన్ఫ్యూజ్ చేసే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

# మాజీ మేయర్ మేకల కావ్య అనుమతుల్లేకుండా ఫాంహౌస్ నిర్మించింది



**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ మేయర్ మేకల కావ్యకు చెందిన ఫాంహౌస్‌ను అనుమతులు లేకుండా నిర్మించినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తన బృందంతో కలిసి నేడు జవహర్ నగర్ పరిధిలోని చెరువులను పరిశీలించారు. అంబేద్కర్ నగర్‌లోని ఇంద్రా చెరువు, డంపింగ్ యార్డు సమీపంలోని నాలా కబ్జాకు గురైనట్లు గుర్తించారు.మేకల కావ్య తన ఫాంహౌస్‌ను అనుమతులు లేకుండా నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. ఇందుకు బాధ్యులైన అధికారులు ఎవరు అనే విషయమై ఆరా తీశారు. ఫాంహౌస్‌లకు అనుమతులు లేకపోవడం, చెరువులను కబ్జా చేయడం వంటి అంశాలు తమ దృష్టికి వచ్చాయని కమిషనర్ రంగనాథ్ తెలిపారు.అనుమతులు లేకుండా నిర్మించిన పెద్దల

ఫాంహౌస్‌లతో పాటు అక్రమ నిర్మాణాలను తప్పకుండా కూల్చేస్తామని తేల్చి చెప్పారు. పేదలను మినహాయించి బడాబాబుల నిర్మాణాలు కూల్చేస్తామన్నారు. పేదల ఇళ్ల సాకుతో అక్రమార్కులు తప్పించుకునే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. అలాంటివారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# హైదరాబాద్ విజయవాడ మధ్య రైళ్ల రాకపోకలు స్టార్ట్







**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్, విజయవాడ మధ్య తిరిగి రైళ్ల రాకపోకలు షూరు అయ్యాయి. మహబూబాబాద్ జిల్లాలో వరదకు కొట్టుకుపోయిన రైల్వే ట్రాక్ మరమ్మత్తు పనులు పూర్తి కావడంతో అధికారులు రైలు సర్వీసులను పునరుద్ధరించారు. విజయవాడ నుండి వరంగల్ మీదుగా హైదరాబాద్ వెళ్లే రైళ్లను ప్రారంభించారు. ట్రయల్ రన్‌గా మొదట విజయవాడ నుండి గోల్కొండ ఎక్స్ ప్రెస్‌ను అధికారులు పంపారు. ఈ ట్రైన్ గుంటూరు, విజయవాడ, వరంగల్ మీదుగా హైదరాబాద్‌కు చేరుకోనుంది ,కాగా, మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం మండలం ఇంటికన్నె రైల్వే స్టేషన్ సమీపంలో వరదకు రైల్వే ట్రాక్ కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. ఈ పరిణామంతో తెలంగాణ, ఏపీ మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో రంగంలోకి దక్షిణ మధ్య రైల్వే అధికారులు యుద్ధ ప్రాతి పదికన ట్రాక్ మరమ్మత్తు పనులు చేపట్టారు. మూడు రోజుల పాటు పగలు రాత్రి శ్రమించి ట్రాక్‌లను పునరుద్ధరించారు.మరమ్మత్తు పనులు పూర్తి కావడంతో కొబ్బరికాయ కొట్టి ఇవాళ (సెప్టెంబర్ 4) అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. ట్రయల్ రన్ సక్సెస్ కావడంతో ఇవాళ (బుధవారం) సాయంత్రం నుండి పూర్తిస్థాయిలో యధావిధిగా రైళ్ల రాకపోకలు కొనసాగించేందుకు అవకాశం ఉంది. కాకపోతే, ప్రమాదం జరిగిన చోట రైళ్ల వేగం తగ్గించనున్నట్లు సమాచారం. దీంతో ఏపీ, తెలంగాణ మధ్య రైళ్లు తిరిగి మళ్లీ పరుగులు పెట్టనున్నాయి.

# ప్రభాస్, రామ్ చరణ్, నారా భువనేశ్వరిలకు కృతజ్ఞతలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

## తెలంగాణలో వరద బీభత్సం

## లక్షలాది మందిపై వరద ప్రభావం

## ఉదారంగా స్పందించిన సినీ హీరోలు, ఇతర రంగాల ప్రముఖులు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో ఇటీవల కురిసిన వర్షాలకు వరద బీభత్సం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, చిత్ర పరిశ్రమ ఉదారంగా స్పందించింది. అగ్ర హీరోలు భారీ విరాళాలతో ముందుకు వచ్చారు. ప్రభాస్ రూ.1 కోటి, మెగాస్టార్ చిరంజీవి రూ.50 లక్షలు, రామ్ చరణ్ రూ.50 లక్షలు, అల్లు అర్జున్ రూ.50 లక్షలు విరాళం ప్రకటించారు. ఏపీ సీఎం చంద్రబాబు అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ వైస్ చైర్ పర్సన్ నారా భువనేశ్వరి రూ.1 కోటి విరాళం ప్రకటించారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో విరాళాలు ప్రకటించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. వరద బాధితులను ఆదుకోవడంలో తెలంగాణ ప్రభుత్వానికి అండగా నిలిచారంటూ కొనియాడారు. కాగా, తెలంగాణ సీఎం సహాయ నిధికి వైజయంతీ మూవీస్ రూ.20 లక్షలు, యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ రూ.15 లక్షలు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ రూ.10 లక్షలు విరాళాలు అందించారు. వీరందరికీ కూడా సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న ఇందల్వాయి వాగు.. రాకపోకలు బంద్..



**హైదరాబాద్ పెన్ పవర్:**నిజామాబాద్ జిల్లాలో రాత్రి కురిసిన వర్షానికి జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఇందల్వాయి మండలంలో పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో పోలీసులు సహాచక చర్యలు చేపట్టిన.. TSFDబృందాన్ని ఎస్సై మనోజ్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు. వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనారోగ్యానికి గురైన వారిని ట్రాక్టర్ల ద్వారా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గన్నారంతో నిజామాబాద్ కు వెళ్తున్న ఆర్టీసీ బస్సును రాత్రి నుంచి పంచాయతీ దగ్గర నిలిపివేశారు.

# కేసీఆర్ డెసిషన్.. వరద బాధితులకు BRS విరాళం




**హైదరాబాద్ పెన్ పవర్:**రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరద వల్ల నిరాశ్రయులైన వరద బాధితులను ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ముందుకు వచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల ఒక నెల జీతం వరద బాధితుల కోసం విరాళంగా ఇస్తున్నట్టు మాజీ మంత్రి హరీష్ రావు ప్రకటించారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు విరాళం ప్రకటించనట్లు హరీష్ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరదల వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలకు అండగా నిలవాలని తమ వంతుగా సాయం అందిచామన్నారు. అదే విధంగా సిద్దిపేట బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఒక నెల జీతం ఖమ్మం వరద బాధితులకు ఇస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు, నదులు, చెరువులు, కుంటలు, కాలువలు, నాళాలు పొంగిపొర్లడంతో రహదారులు జలమయం అయ్యాయి. రవాణా వ్యవస్థ ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. వరదల కారణంగా పదుల సంఖ్యలో మరణాలు చోటు చేసుకోగా.. వేల మంది నిరాశ్రయిలయ్యారు. ఇళ్లు, వాకిలి, కూడు, గుడ్డా సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. ఈ క్రమంలో వరద బాధితులను ఆదుకుంనేందుకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలోనే వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ నెల జీతాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ విరాళంగా ప్రకటించారు.

# ఆదివాసీ మహిళపై లైంగికదాడి.. అట్టుడుకుతోన్న ఆసిఫాబాద్



**హైదరాబాద్ పెన్ పవర్:**కొమురంభీం జిల్లా జైనూర్ మండలానికి చెందిన ఆదివాసీ గిరిజన మహిళపై జరిగిన లైంగికదాడిని నిరసిస్తూ.. ఇవాళ పట్టణంలోని సిర్పూర్, జైనూర్, లింగాపూర్ మండలాల నుంచి పెద్ద ఎత్తున్న ఆదివాసీలు ఆందోళనకు దిగారు. నిందితుడి ఇంటిని ధ్వసం చేశారు. దీంతో జైనూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఆందోళనకారులు మార్కెట్‌లో తోపుడు బండ్లను నిప్పు అంటించారు. సామాగ్రిని రోడ్డుపై పడేశారు. డీఎస్పీ సదయ్య ఆధ్వర్యంలో పోలీసులు ఆందోళన కారులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పరిస్థితులు అదుపులోకి రాకపోవడంతో స్పెషల్ పార్టీ పోలీస్‌టీమ్‌లను రంగంలోకి దింపారు. వెంటనే నిందితుడిని అరెస్ట్ చేసి, బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఈ నెల 7, 17న సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్ పెన్ పవర్:**2024, సెప్టెంబర్ నెలలో.. 7, 17వ తేదీలను సెలవు దినాలుగా ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.. మిలాద్ ఉన్ నబీ, గణేష్ చతుర్థి పండుగలకు తెలంగాణ ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. సెప్టెంబర్ 7వ తేదీ గణేష్ చతుర్థి, సెప్టెంబర్ 17న మిలాద్ ఉన్ నబీకి హాలీడే ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, తెలంగాణ సాధారణ సెలవుల క్యాలెండర్ ప్రకారం.. 7వ తేదీ గణేష్ చతుర్థి, సెప్టెంబర్ 16న మిలాద్ ఉన్ నబీకి సెలవుగా డిక్లేర్ చేశారు.

అయితే, నెలవంక దర్శనం తేదీని బట్టి మిలాద్ ఉన్ నబీ హాలీ డే డేట్ మారింది. మొదట నిర్ణయించిన 16న కాకుండా.. 17వ తేదీని మిలాద్ ఉన్ నబీ హాలీడే గా ప్రభుత్వం తాజాగా డిక్లేర్ చేసింది. ఈ నెల 7వ తేదీన గణేష్ వినాయక చవిత ప్రారంభం కానుండగా.. 17న నిమజ్జనం జరగనుంది. 17న వినాయక నిమజ్జనం జరగనుండటంతో అదే తేదీన జరగాల్సిన మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు ర్యాలీ వాయిదా పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 19వ తేదీన మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు ర్యాలీ జరిగే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం.

# మేడారంలో సుడిగాలి బీభత్సం... 50వేలకు పైగా చెట్లు నేలమట్టం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. చాలా చోట్ల వాగులు ఉప్పొంగి రోడ్లన్నీ జలమయమై రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో వరదలు కాలనీలు ముంచెత్తుతున్న క్రమంలో జనం తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇదిలా ఉండగా.. భారీ వర్షాలకు అడవులు కూడా దెబ్బతింటున్నాయి. ములుగు జిల్లాలోని తాడ్వాయి ఫారెస్ట్ భారీవర్షాలకు తీవ్రంగా దెబ్బతింది.

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలు తాడ్వాయి ఫారెస్ట్ పై తీవ్ర ప్రభావం చూపాయి. అడవిలో 200 హెక్టార్లలో 50 వేలకు పైగా చెట్లు కూలిపోయాయి. విషయం తెలుసుకున్న అటవీ శాఖ ఉన్నతాధికారులు ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. ఒక్క గాలివానకే ఇంత పెద్ద నష్టం జరగడంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు అటవీశాఖ అధికారులు. ఈ రేంజ్ లో నష్టం వాటిల్లటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు అధికారులు.

# ఏసీలోనే ఉంటున్నారా..? ఎన్ని వ్యాధులు వస్తాయో తెలుసా....

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏసీకి అలవాటు పడితే కూడా చాలా రకాల వ్యాధుల బారిన పడాల్సి ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆ తర్వాత చాలా పెద్ద సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. అయితే ఏసీ వల్ల కలిగే సమస్యలు ఏంటో తెలుసుకుందాం. బయట ఎంత వర్షం పడుతున్నా కొంతమంది ఏసీ లేకుండా ఉండలేరు.. అలాంటి వారు .. వారే కాదు.. తోటి వారిని కూడా ఇబ్బంది పెడుతుంటారు. వారు పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు మాదిరిగా మూరంగా వ్యవవహరిస్తూ.. తోటి వారి గురించి అసలు పట్టించుకోరు. ఇక అలాంటి వారిని మూరదేవోభవ అని వదిలేసి మీ జాగ్రత్తలో మీరు ఉండేలా ప్రయత్నించుకోండి.

ఏసీని వాడకుండా అస్సలు ఉండలేరు. ఏసీలు, కూలర్లు వాడుతూ ఇంట్లో సేద తీరుతున్నామని అనుకుంటారు.. అయితే ఆరోగ్యపరంగా చాలా ఇబ్బందులు పడతారు. అయితే ముఖ్యంగా ప్రతీ ఆఫీసు, ఇళ్లలో ఏసీలు ఎక్కువగా ఉంటాయి. అవసరానికి అనుగుణంగా వాడుకోవాలి. అంతేకాని ఉన్నది కదా అతిగా వాడితే ఇబ్బందులు పడతారు.

ఎయిర్ కండీషనర్ దుష్ప్రభావాలు: ఎయిర్ కండీషనర్ నుండి వచ్చే గాలి మన ఆరోగ్యానికి మాత్రమే హాని కలిగిస్తుందని కొందరు అనుకుంటారు. అయితే ఇది మన చర్మాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. అటువంటి పరిస్థితిలో ఎయిర్ కండీషనర్కు బదులుగా కొన్ని సహజ వస్తువులను ఉపయోగించాలి.



**ఉబ్బసం** : ఎయిర్ కండీషనర్ నుండి వచ్చే గాలి ఆస్తమాని ప్రేరేపిస్తుంది. అంతేకాదు శ్వాసకోశ వ్యాధులకు కూడా కారణమవుతుంది. ఆస్తమా పేషెంట్ అయితే, ఏసీ గాలికి దూరంగా ఉండాలి లేదా పరిమితంగా వాడాలి. పరిమిత సమయం వరకు ఎయిర్ కండీషనర్ను ఉంచాలి. సాధ్యమైతే సహజ పద్ధతులను ఉపయోగించాలి.

**నిర్జలీకరణ:** అత్యంత ప్రమాదకరమైన సమస్య డీహైడ్రేషన్. అటువంటి పరిస్థితిలో, తగినంత నీరు త్రాగడానికి సలహా ఇస్తారు. కానీ నిరంతరం ఏసీలో కూర్చోవడం కూడా ఈ సమస్యను కలిగిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కువ సేపు ఏసీలో కూర్చోవడం మానుకోండి.

**అలెర్జీ రినైటిస్** : ఏసీలో ఎక్కువ సమయం గడపడం కూడా అలర్జిక్ రినైటిస్కి ప్రధాన కారణం అవుతుంది. ఎక్కువసేపు ఏసీలో కూర్చోకుండా ఉండటానికి ప్రయత్నించండి.

**ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం:** ఎక్కువ సేపు ఏసీలో కూర్చోవడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది.

**తల తిరగడం, తలనొప్పి** : ఎక్కువ సేపు ఏసీలో కూర్చోవడం వల్ల కళ్లు తిరగడం, వాంతులు లేదా తలనొప్పి వంటివి తీవ్రమవుతాయి. అటువంటి పరిస్థితిలో, ఏసీలో కూర్చునే సమయాన్ని పరిమితం చేయండి.

**పొడి బారిన చర్మం** : ఏసీ గాలి చర్మ ఆరోగ్యానికి కూడా హాని కలిగిస్తుంది. నిజానికి ఎయిర్ కండీషనర్లో ఎక్కువసేపు కూర్చోవడం వల్ల చర్మం పొడిబారుతుంది. అందుకే ఏసీ ముందు ఎక్కువ సమయం పాటు కూర్చోకూడదు.

**మెదడు సమస్యలు:** AC గాలి వలన మెదడు కణాలు బలహీనపడతాయి. దీని కారణంగా మెదడు సామర్థ్యం, పనితీరు దెబ్బతింటుంది. ఇది మాత్రమే కాదు, మీరు తలనొప్పితో పాటు నిరంతరం మైకంతో బాధపడవచ్చు.

**శ్వాసకోశ సమస్యలు:** శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు ఏసీలో ఉంటే జాగ్రత్త వహించాలి. ఏసీలో ఉండడం వల్ల చాలా మందికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా దగ్గు వస్తుంది. అలాగే గొంతు పొడిబారడం, కళ్ళు పొడిబారడం వంటి సమస్యలు కూడా రావచ్చు. ముందుగా జాగ్రత్తగా ఉండండి.

**కీళ్ల నొప్పులు:** ఏసీ గాలి వల్ల బాడీ పెయిన్తో పాటు కీళ్ల నొప్పులు కూడా వస్తాయి. చల్లటి గాలి శరీర నొప్పులు, కీళ్ళు, వెన్ను నొప్పికి కారణమవుతుంది. ఒక అధ్యయనం ప్రకారం, కీళ్ల నొప్పులతో బాధపడేవారు ఏసీలో ఉంటే నొప్పుల సమస్య పెరుగుతుంది.

# విదేశాల్లోనూ వినాయకుడు చాలా ఫేమస్: ఆ దేశాలు ఇవే

**హైదరాబాద్ పెన్ పవర్:**తొలి పూజలందుకునే ఇలవేలుపుగా ఏకదంతునికి పేరు. గణపతిని దేవ, మానవ గణాలకు అధినాయకుడిగా భావిస్తారు. 'గణానాం త్వా గణపతిగ్ం హవా మహే' అని మంత్రాలు పూజల్లో ఆయనకు అగ్రస్థానం ఇచ్చాయి. శివ, విష్ణు కల్యాణాల్లో సైతం తొలుత గణపతిని కొలవడం ఆనవాయితీ. ఇండ్లల్లో జరిగే సాధారణ నోముల నుంచి వైదిక యాగాల వరకు మొదటి పూజ వినాయకుడిదే. ఆదిగురువు గణపతికి అనేక దేశాల్లో దేవాలయాలు నిర్మించి పూజిస్తున్నారు. నేడు అవి ఆధ్యాత్మిక కేంద్రాలుగా భాసిల్లుతున్నాయి.

థాయ్‌లాండ్: వినాయకుణ్ణి థాయ్‌లాండ్‌లో 'ఫ్రా ఫికనెట్' అని పిలుస్తారు. బ్యాంకాక్‌కు చెందిన ల్యాంగ్ పొర్ అనే బౌద్ధ భిక్షువు గణపతికి ఆలయాన్ని నిర్మించమని ప్రభుత్వాన్ని కోరాడు. దానికోసం తన భూమిని విరాళంగా ఇచ్చాడు. కొంతమంది దాతల సహకారంతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిచేసింది. ఇందులో థాయ్‌లాండ్‌లోనే అతి పెద్ద వినాయక విగ్రహాలు ఉన్నాయి. అందులో ఒక విగ్రహం 15 మీటర్ల ఎత్తు, 9 మీటర్ల వెడల్పు ఉంటుంది. మరో విగ్రహాన్ని 2010లో చెక్కారు. ఇది 9 మీటర్ల ఎత్తు, 15 మీటర్ల వెడల్పు ఉంటుంది. థాయ్‌లాండ్ ప్రజలు ప్రజలు విఘ్నేశుడిని సక్సెస్ కి చిరునామాగా భావిస్తారు. ఆర్ట్స్, ఎడ్యుకేషన్, ట్రేడ్ (వ్యాపారం).. ఇలా ఏ రంగంలో అయినా ఫ్రా ఫికనెట్ విఘ్నేశుడికి ప్రాధాన్యం ఇవ్వాల్సిందే. గుళ్లలోనే కాదు.. ప్రతీ ఇళ్లలోనూ ప్రత్యేక పూజలు చేస్తారు. . థాయ్ లాండ్ ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ ఎంబ్లమ్లో గణేశుడి రూపం ఉంటుంది. 19వ శతాబ్దంలో మన దేశం నుంచి ఒక ప్రతిమను సిలోమ్లో ని 'వాట్ ఫ్రా శ్రీ ఉమాదేవి' టెంపుల్లో ఉంచారు. ఈ గుడిలో ప్రతీ ఏటా ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. థాయ్‌లాండ్ కొన్నిచోట్ల విఘ్నేశుడి పూజా విధానంలో ప్రత్యేకమైన శైలి కనిపిస్తుంది. పని సక్సెస్ అయితే స్వీట్స్, ఫ్రూట్స్ దేవుడికి నివేదనగా సమర్పించి పూజలు చేసి ఊరేగిస్తారు. ఒకవేళ పని జరగకపోతే దేవుడి ఫొటో, విగ్రహాన్ని రివర్స్‌లో వేలాడదీసి తమ బాధను వెళ్లగక్కుతారు. ఈ దేశంలో బిజినెస్ గాడ్'గా వినాయ కుడికి మరొక పేరుంది. అందుకే బ్యాంకాక్ సెంట్రల్ వరల్డ్ బిల్డింగ్ బయట కూడా కొలువై పూజలు అందుకుంటున్నాడు థాయ్లా లాండ్ వినాయకుడు



**డ్యూయెల్ వినాయకుడు .. జపాన్ లో కాంగిటెన్**

ప్రపంచంలోనే అత్యాధునిక సాంకేతికత కలిగిన దేశం జపాన్. ఇక్కడ కూడా గణేషుడిని పూజిస్తారు. ఇక్కడ గణపతిని 'కాంగిటెన్' అని పిలుస్తారు. దీని అర్థం 'ఆనంద దేవుడు' అని. ఇక్కడ శ్రీ గణేష్ ని అనేక రూపాల్లో పూజిస్తారు. ముఖ్యంగా నాలుగు చేతుల గణపతిని ఇక్కడ ఎక్కువగా పూజిస్తారు

జపాన్లో 'కాంగి-టెన్'గా పూజలు అందుకుంటున్న విఘ్నేశుడు చాలా పవర్ఫుల్ అని భక్తుల నమ్మకం. మంచికి, సంతోషానికి, సంపదకు ప్రతీకగా కాంగిటెన్ దేవుడ్ని భావిస్తారు జపాన్ ప్రజలు. ముఖ్యంగా జపనీస్ బుద్ధిజమ్ పాటించే షింగోన్. తెండై స్కూల్స్ కి చెందినవాళ్లు కాంగిటెన్ను ఆరాధిస్తుంటారు. వీళ్లు పవిత్రతకు ప్రతీకగా ఈ దేవుడ్ని భావిస్తారు. కాంగిటెన్ వినాయకుడి రూపం మాదిరిగానే ఉంటుంది. కానీ, డ్యుయెల్ కాంగిటెన్ రూపం ఎక్కువ పాపులర్ ఇక్కడ. మేల్-ఫీమేల్ హ్యూమన్ బాడీ ఏనుగు తలతో ఉంటుంది డ్యూయెల్. కాంగిటెన్ విగ్రహం. ప్రతీ గుడి బయట కాంగిటెన్ ప్రతిమ కచ్చితంగా ఉంటుంది. అందుకే కాంగిటెన్ ను ఆలయ రక్షకుడిగా పిలుస్తారు భక్తులు. అంతేకాదు అదృష్టాన్ని తెచ్చిపెట్టే దేవుడిగా నమ్ముతారు. కాబట్టే సినిమా వాళ్ల దగ్గరి నుంచి పొలిటీషియన్స్, బిజినెస్ మెన్, ఆఖరికి గ్యాంబ్లర్స్ కూడా కాంగిటెనికి పూజలు చేస్తుంటారు. రైస్ వైన్, ముల్లంగి, బన్ను దేవుడికి నైవేద్యంగా సమర్పిస్తుంటారు. పూజ ముగిశాక ఒక కవర్లో ప్యాక్ చేసి ఆ విగ్రహాలను భద్రంగా దాచిపెడతారు. ఎందుకంటే అదృష్టం కోసం ఆ విగ్రహాలను దొంగతనం చేస్తుంటారు కొందరు.

జపాన్ మొత్తంలో రెండు వందలకు పైగా కాంగిటెన్ ఆలయాలు ఉన్నాయి. కానీ, ఇకోమా పర్వతం మీద ఉన్న 'హొజాన్-జీ' టెంపుల్ మాత్రం చాలా ప్రత్యేకం. ఆరో శతాబ్దానికి చెందిన ఈ గుడి కొన్ని వందల సంవత్సరాల పాటు పూజలు అందుకుంది. భూకంపం తర్వాత వేల సంవత్సరాల పాటు కొండచరియల కింద ఉండిపోయింది. తిరిగి 17వ శతాబ్దంలో ప్రపంచానికి ప్రపంచానికి ఈ ఆలయం ఉనికి తెలిసింది.

అమెరికా: అమెరికాలోని న్యూయార్క్‌లో 'శ్రీ మహావల్లభ గణపతి ఆలయం' ప్రసిద్ధి. అక్కడ నిర్మించిన మొట్టమొదటి హిందూ దేవాలయం ఇదే కావడం విశేషం. ఈ ఆలయాన్ని స్థానికులు 'ఫ్లషింగ్ టెంపుల్'అని పిలుస్తారు. అమెరికాలో చాలాచోట్ల లంబోదరునికి ఆలయాలున్నాయి.

**సింగపూర్** : సింగపూర్‌లోని సిలాన్ రోడ్డులో 'శ్రీ సెంపెగ వినాయగర్' ఆలయం ఉంది. చోళ రాజుల నిర్మాణ శైలిలో నిర్మితమైన దీనికి 162 ఏండ్ల చరిత్ర ఉన్నది.

**ఐర్లాండ్** : బెర్లిన్‌కు చెందిన విక్టర్ లాంగ్‌హెల్డ్‌కు ఆధ్యాత్మిక యాత్రలు చేయడమంటే చాలా ఇష్టం. ఆసియాలో పర్యటించినపుడు వినాయకుడి భక్తుడిగా మారాడు. వినాయకుడి మీద ఉన్న భక్తితో వివిధ భంగిమల్లో విగ్రహాలను చెక్కించాడు. వీటిని ఐర్లాండ్‌లోని కౌంటీ విక్లోకు సమీపంలోని 'విక్టోరియా వే' పార్కులో ప్రతిష్ఠించాడు. తమిళనాడుకు చెందిన భారతీయ శిల్పకారులు ఈ విగ్రహాలను చెక్కారు. విగ్రహాల కోసం గ్రానైట్ శిలను ఉపయోగించారు. ఒక్కో శిల్పాన్ని చెక్కడానికి ఐదుగురు శిల్పులు దాదాపు ఏడాదిపాటు శ్రమించారు. ఒక్కో విగ్రహం 3 నుంచి 5 అడుగుల ఎత్తు ఉంటుంది.

**నేపాల్‌లో తంత్ర గణపతి** : నేపాల్‌లో హిందూ దేవుళ్ల ఆలయాలు కోకొల్లలు. గణపతి గుళ్లూ ఎక్కువే! అక్కడి వారు తాంత్రిక ఉపాసనలో విఘ్నేశ్వరుడిని ఎక్కువగా ఆరాధిస్తుంటారు. నేపాల్‌లోని ఆలయాల్లో కనిపించే గణపయ్య విగ్రహం కాస్త భిన్నంగా ఉంటుంది. ఏటవాలు కళ్లతో ఉంటాడు. విగ్రహం చేతుల్లో మొక్కలు ధరించి ఉండటం విశేషం. ప్రకృతి ప్రేమికులు గణపతిని పంటల దేవుడిగా భావిస్తారు.

**మయన్మార్‌లో బ్రహ్మగా..**వినాయకుడు అంటే మనం శివపార్వతుల తనయుడిగా కొలుస్తాం. కానీ, మయన్మార్‌లో విఘ్నేశ్వరుడిని బ్రహ్మగా భావిస్తారు. అందుకు ఓ పురాతన గాథ కూడా ప్రచారంలో ఉంది. బ్రహ్మదేవుడి శిరస్సు భంగం అయినప్పుడు.. ఏనుగు తలను అతికించారనీ.. అలా బ్రహ్మ దేవుడు కాస్తా గజాననుడిగా మారాడని విశ్వసిస్తారు. నేటికీ మయన్మార్‌లో వినాయక చవితికి గణపతిని పరబ్రహ్మగా పూజిస్తుంటారు. వినాయక చవితి సమయంలో వారం రోజులు విశేష పూజలు నిర్వహిస్తారు.